# బహుమానం

రచన :
"మైత్రిశ్రీ"

(గతసంచిక తరువాయి)

రమ - తాళంచేతులిచ్చి, త్వరగా వెళ్ళమని సంజ్ఞ చేసి, లోనికివెళ్ళింది—...చిరునవ్వుతో డ్రైవరందుకుని బీరువా తెరచి - అదమం ఇరవై వేలన్నా - తనతో తెచ్చిన పెద్దసంచిలో, నోట్లన్నీ కుక్కి, కట్టివేశాడు-... అకస్మాత్తుగా, రామం అలికిడివిని చూచి అనుమానించి సా ముసుగుండడంవలన తనవాడే, సహాయంకోసం, తనను కనిపెట్టి, వచ్చివుంటాడనీ, సంతృప్తిచెందాడు— ..

రామంకూడా; గ్రహించి ధైర్యం, వహించాడు' ఇంతలో రమ, వస్తూండడంవలన చూసి కంగారుగా, సంచిని రామానికిచ్చి, కారులో చేరవేయమన్నట్టు, సంజ్ఞ చేసి - రమవద్దకెళ్ళాడు. డ్రైవర్ నిట్టూర్పు విడిచాడు. రామం ఆనందంతో—... రెండుమూడేళ్ళనుడి, తనస్నేహితుల కార్లలో, తిరుగుతూ సంపాదించిన, ఆకారు నడిపే, కొద్ది అనుభవమూ— ఇప్పు డక్కరకువచ్చినందుకు, అభినందించుకున్నాడు-... కొంచెం ప్రయత్నంతో, క్షణంలో స్టార్టుచేసి, మెఱుపులా కారుతో, కారు చీకట్లో, మెఱిసిపోయాడు-...

శబ్దంవిని, గోడమీంచిచూస్తూ, నిశ్చేష్టుడైపోయి - ఏం తట్టిందో ఏమో, 'దొంగ-దొంగ' అని అరిచి, దూకేసాడు డ్రైవర్. ఆ గగ్గోలుకి హాల్లో లైట్లు వెలిగాయి - రమ తండ్రివచ్చి ఇనపెట్టెచూచి గుండెబాదుకున్నాడు- అవాటుగా, డ్రైవరువచ్చి, నేనిప్పుడే వాణ్ని మనకారులో, వెళ్ళి పట్టుకుంటాను అంటూ పరుగెత్తి రమ కారులో వెంబడించాడు.

ఎంతసేపటికీ రామంకారు, కనబడంలేదు.- ఏదో [illegible]చి, వెంటనే మరోమార్గం, పట్టించడంతోనే కనుచూపుమేరలో, కారు కనపడింది. వెంటనే జేబునుండి పిస్టల్, తీసి చాలాసార్లు గురిచూసి, కాలుస్తూనేవున్నాడు డ్రైవర్—... రెండుమూడుగుండ్లు, కారువెనుక అద్దాన్ని పగులగొట్టి, ఒకగుండు రామం ఎడమ భుజాన్నీ, దూసుకుంది. మరొకటి కుడి డొక్కలోన్నూ, ఇంకొకటి వెనుక చంక్రం టైరుకూ, తగిలి - బ్రేకువేయబడి, ఆగిపోయిందికారు - ఐనా మైదానం చేరుకున్నందున, సంతోషంగా - బాధనోర్చుకుని బలవంతంగా, నడుస్తూ సంచితో ప్రక్క, చెట్ల నీడల్లోకెళ్ళి, వెంటతెచ్చిన పిస్టల్ తో ఎదిరిస్తున్నాడు రామం.

కార్ల శబ్దం - పిస్తోళ్ళశబ్దా, విని అనేక అవకాశాల కోసం, నిరీక్షిస్తున్న - ధర్మవిప్లవాకాంక్షు మిత్రులు - గమనించి పెద్దపెద్ద టార్చిలైట్లుతో, వెదుకుతున్నారు. రామం ఉత్సాహంతో, జేబునుండి తన పెద్దరుమాలు తీసాడు కాని, తెల్లదది -... ఎలా ఔతుంది కాషాయం?-

వెన్నునుండి, భుజంనుండి, పిల్లకాలువలుగా కారిపోతూవుంది రక్తం అందులో, తడిపివేయబోయి, చటుక్కున ఆగాడు - ఒక గూండాగుండు తగిలి, చీలి గాయమైన భాగంలోని మలిన రక్తంతోనా, ఆ పవిత్రజండా చేయడం?

వెంటనే తనవద్దనే, వున్న చిన్నచాకుతో చేతిపై గాఢంగా, చీల్చి చిందుతున్న నెత్తురుపై, రుమాల కప్పాడు,

అనేకమంది, రాక్షసుల్ని, మనిచేయ గలిగిన తన బాధ్యతకు పొంగిపొరలి కళ్ళనుండి, అవిరామంగా కారే ఆనందాశ్రువులు, అతని వెచ్చని రక్తంతో పాటుకలిసి, ఆ గుడ్డలో లీనం చెందాయ్-.. ఒక పొడుగుపాటి కొమ్మవిరిచి దాన్నికట్టి, పైకెత్తాడు, బాధగావున్నా, సగర్వంగా - కాషాయాన్ని పోలిన పవిత్ర జండా ఐందిపుడు. కొన్ని క్షణాల్లోనే విద్యుత్ జ్వలనంలాంటి, వెలుగుల్లో ఆ జండా, మిరిమిట్లు గొలిపేలా, మెఱిసిపోయింది.

ఆనందోత్సాహ సంకేతాల్తో ధర్మవిప్లవాకాంక్షు మిత్రులు, చుట్టుముట్టారు. కొంతమంది మిత్రులు, డ్రైవర్ని కొంతదూరం, తరమడంవలన రామానికి స్వేచ్ఛగా మాట్లాడే, సావకాశం కలిగింది.

రామం చాలానీరసించినా, కొంచెం ఓపికతో-దుండగీల స్థావరమైన, బంగళా వివరం వారి నాయకుడకు, డ్రైవరు సంగతీ - అన్ని విషయాలూ-చెప్పి, సంచి వప్పగించాడు. అప్పటికి, కుదుటపడి, ఒక మిత్రుని ఒళ్ళో వాలిపోయాడు.

వెంటనే ఒక మిత్రుడు సంచితో, మైదానం చుట్టూ వున్న చెట్లగుంపులో కలిసిపోయాడు. మరొకమిత్రుడు,

రామాన్ని చాలా జాగ్రత్తగా, భుజం పైకెత్తుకుని నడుస్తూ, కొంతదూరం వెళ్ళి అక్కడవున్న మోటార్ సైకిల్ పై, పిడుగులా గర్జిస్తూ వెళ్ళాడు.

వెంబడించబోయిన, డ్రైవర్ చెవుల్లోనూ అధర్మా ప్రకృతి బయల్లోనూ ధర్మవిప్లవాకాంక్ష మిత్రుల, పిరంగుల్లాంటి అనేకమైన ధ్వనులు, ద్విగుణీకృతంతో, సవాలుగా, ప్రచండ ప్రజ్వలనంతో, ప్రతిధ్వనించాయ్. ప్రాణాలతీపితో, డ్రైవరు, పరాభవమై పారిపోయాడు.

ఇంకా గుంపులు గుంపులుగా, అనేక ప్రదేశాల్నుండీ యమయాతనలు పడిన, కాందిశీక ప్రజలు హోము చేస్తూ వస్తున్న, హాహాకారాల, మేలుకొలుపులతో లోకంలో తూర్పున భాస్కరోదయమైంది. వాళ్ళ కన్నీళ్ళ చిలకబడిన, అందరి హృదయాలూ — సిమ్మెంటు కట్టడాల్లా ధృడపడసాగినయ్.

ఏ మీటింగూ లేకుండానే. చేతికందిన ఆయుధాల్తో ప్రజలు చెలరేగిపోతున్నారు. అందుకతోడు దుండగుల స్థావరమైన, ఈవూరి దక్షిణాన చివరగల 'బంగళా'ను చుట్టుముట్టండి' అనే బోర్డులు, అనేకచోట్ల, కట్టివుండడంవలన, మరింత ఉద్రేకంతో వారి నాశనాన్ని కాంక్షిస్తూ పోతున్నారు. వాళ్ళ నదుపులో పెట్టడం, ప్రభుత్వ పరివారానికి అసాధ్యమైంది.

అప్పటికి మధ్యాహ్నం 12 గంటలై ప్రచండంగా, కిరణాలు ప్రసారం చేస్తున్నాయ్. బంగళాలో నుండి, భయంకరంగా పేల్తున్న ధ్వనులవలన, ప్రజలు, వింత చెందుతున్నారు. ఉన్నట్టుండి ఒక్కసారి అగ్నిపర్వతం బ్రద్దలైనట్లుగా, బంగళా అంతా, బ్రద్దలైపోయింది. తుఫానులా లేచిన ఆ పొగ, చాలాసేపటికి, చల్లారిన తర్వాత, అక్కడున్న ప్రతి వస్తువూ, స్పష్టంగా కనిపించసాగింది. చూస్తూ అందరూ, ఒక్కసారి పొందారు ఆశ్చర్యం. బంగళాకు కొంచెం వెనుకగా, రెండు వైపులా పాతిన రెండు నిలువుకర్రలకు, ఒక పెద్ద గెడ బొంగు, అడ్డంగా కట్టివుండి, దానికి పది, పదిహేను మానవాకృతులు, వ్రేలాడుతూ, కొన ఊపిరితో ఇంకా గిజగిజ, తన్నుకుంటున్నాయ్...

తొందరగా అందరూ, అక్కడికి చుట్టుముట్టారు, తుపాకీ గుండ్లతో, చాలాచోట్ల తూట్లుపడిన, ఆ దేహాల చాతలపై. పెద్దపెద్ద అక్షరాలతో కరిబోర్డులు, కనిపించాయి. వార్తాపత్రికల్లో పేర్లు ప్రమోగిన, దుండగీలు ఒక్కొక్కరూ అక్కడే వ్రేలాడుతూ వున్నారు. మధ్యగా ఒకటి విష్టదేహానికి మరింత పెద్దక్షరాలతో- స్వజాతి ద్రోహి 'డ్రైవర్' అని కొట్టారు. అందరూ ఎంతో ఆశ్చర్యంతో చదివారు.

'ప్రజల హంతకులైన, వీళ్ళకు నాయకుడై, మన మధ్యనే తిరుగుతూ, దోచుకోదలచాడు, ఈ డ్రైవరు. ఈ హాస్టల్లో చికిత్స పొందుతున్న, రామం సహాయంతో, వీళ్ళు దోచిన యావదాస్థీ వీళ్ళ ఈ స్థావరాన్నీ, కనుక్కోగలిగాం. రేపటికి, ఎవళ్ళడబ్బు వాళ్ళకు అందచేయబడుతుంది. అనేకమంది ప్రాణదాత! రామానికి ప్రేమాజోహార్లు-ఇట్లు ధర్మవిప్లవాకాంక్ష మిత్రులు'

అంతా 'జై వీర రామానికీ, జై-రామం-జిందాబాద్ ధర్మవిప్లవాకాంక్ష మిత్రులు-వర్ధిల్లాలి' అంటూ ప్రజలు కట్టతెగిన ప్రవాహంలో హాస్టల్‌ను చుట్టూక్రమ్మారు.

భారంగా వుండి లేవలేని రామూ పరిస్థితిని డాక్టర్లు వర్ణించిచెప్పినా వినేలా కనబడలేదు. ఇంక లాభంలేదని త్రోపుడు కుర్చీమీదనే కూర్చోబెట్టి తోసుకుని, మేడపై భాగాన్నుండీ దర్శనం చేయించక తప్పింది కాదు; రామాన్ని రక్తం చాలా, వ్యయమైపోయి, నరాలు. స్వాధీనం తప్పి సొమ్మసిల్లిపోయిన రామం, అలానే వున్నాడు.

'రామం జిందాబాద్ ప్రజోద్ధారకుడు, రామం, జిందాబాద్' అలా కొన్నివేలమంది, ఒక్కుమ్మడిగా, ధ్వనిచేస్తున్న ఆ చైతన్య జీవశక్తితో, రామం కళ్ళు తెరచుకున్నాయ్. మళ్ళీ అతనిచెవుల్లో, జయజయధ్వనులు ప్రతిధ్వనించాయ్:

ఆ అమూల్యానందాన్ని, దర్శిస్తూ గ్రహించిన కళ్ళు సంతృప్తితో. అలాగే వుండిపోయాయి. ధారలుగాపారలి వచ్చిన, ఆనందాశ్రువులు, అరిచారలు కట్టాయ్. ఇక అన్నీ గ్రహించిన రమ లీల మొదలయిన విలాసినులు, పశ్చాత్తాపంతో దగ్ధమై రామం, పరిచయాదృష్టంకోసం ముందుకు వచ్చి పలకరించారు కాని, లాభం లేకపోయింది, ప్రక్కనే వున్న డాక్టరు పరీక్షించి, నిర్ఘాంతపోయాడు. రామం ఆత్మ ఆనందమయలోకంలోకి ఎప్పుడో చేరిపోయింది.

ఆ వార్త అంతటా అప్పుడే పిడుగులా, వ్యాప్త చెందింది. రమ, మొదలగువారితో కలిసి, అక్కడకు చేరినవారంతా ఆనందాశ్రువుల్తో, రామానికీ జోహార్లు చేస్తూ, బయలుదేరారు...కొన్నివేల చేతులు, అశ్రువులతో తడిసిన, రకరకాల పుష్పాలతో, వర్షంలా జలజలరాల్చాయ్. ఆ పవిత్రదేహం వంతులు, వంతులుగా, తాకిమోస్తూ, పూరేగించిన ప్రతివారూ, బంగళా దాపుమందే పోతున్నప్పుడు, కాల్చివేయబడిన ప్రజాహంతకులైన ఆ పాపాత్ముల, దేహాలపై అసహ్యంతో వుమ్మూ-మన్నూ వేశారు...అదే వాళ్ళకు తగిన బహుమానం—